జిల్లాలో తహసీల్దార్ల బదిలీ

హాజీపూర్, జూలై 27 : జిల్లాలో 8 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ కుమార్ దీపక్ ఉత్తర్వులు జారీ చేశారు. రిజర్వులో ఉన్న యూ జ్యోత్స్నను బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయం అడ్మినిస్ట్రేవ్ (ఏవో)గా, ఇటీవల కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి మంచిర్యాలకు బదిలీపై వచ్చిన శ్రీనివాస్ రావ్ దేశ్ పాండేను హాజీపూర్ మండలానికి, హాజీపూర్ తహసీల్దార్ పీ సతీశ్‌కుమార్‌ను కలెక్టరేట్‌కు, రఘతుల్లాను మంచిర్యాల తహసీల్దార్‌గా, మంచిర్యాల తహసీల్దార్‌ను మంచిర్యాల రెవెన్యూ డివిజనల్ (ఆర్డీవో) కార్యాలయ ఏవోగా, ఏ దిలీప్‌కుమార్‌ను లక్షెటిపేట తహసీల్దార్‌గా, లక్షెట్టిపేట తహసీల్దార్ టీ రాఘవేందర్ రావును కలెక్టరేట్‌లో ప్రొటోకాల్ అధికారిగా, ఆర్ అరవింద్‌కుమార్‌ను కలెక్టరేట్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, శనివారం సాయంత్రం తమకు కేటాయించిన కార్యాలయాల్లో బాధ్యతలను చేపట్టారు.

బాధ్యతల స్వీకరణ

హాజీపూర్ : బాధ్యతలు స్వీకరిస్తున్న కమాండెంట్ వెంకట్రాములు

రెబ్బెనలో బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్ రామ్మోహన్

హాజీపూర్, జూలై 27 : హాజీపూర్ మండలం గుడిపేటలోని 13వ తెలంగాణ ప్రత్యేక పోలీస్ బెటాలియన్ ఇన్‌చార్జి కమాండెంట్‌గా పీ వెంకట్రాములు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన 15వ ఖమ్మం జిల్లా సత్తుపల్లి బెటాలియన్ నుంచి మంచిర్యాల జిల్లాకు బదిలీపై వచ్చారు. ఈ మేరకు బెటాలియన్ అధికారులు, వైద్యాధికారులు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు స్వాగతం పలికారు. అలాగే కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి మూడు రోజుల క్రితం జిల్లాకు బదిలీపై వచ్చిన శ్రీనివాస్ రావ్ దేశ్ పాండే.. హాజీపూర్ తహసీల్దార్ పీ సతీశ్‌కుమార్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది పూల మొక్కను అందించి, స్వాగతం పలికారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూలై 27: ఆసిఫాబాద్ తహసీల్దార్‌గా రోహిత్ దేశ్‌పాండే బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

రెబ్బెన, జూలై 27: రెబ్బెన తహసీల్దార్‌గా రామ్మోహన్ బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, డీలర్లు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

కళాశాలలో సాహిత్య అకాడమీ సదస్సు

లక్షెట్టిపేట, జూలై 27 : లక్షెట్టిపేట పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో శనివారం వివిధ భాషల సాహిత్య అకాడమీ సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా తెలుగు విభాగంలో పాట సామాజిక చైతన్యం, సాహిత్య సదస్సు వైభవంగా జరిపారు. తెలుగుభాష సలహాదారు ప్రొఫెసర్ ఎస్ రఘు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో సాహిత్యాన్ని వ్యాప్తి చేయడం, పరిరక్షించడం ద్వారా సమాజంలో మానవ విలువలను కాపాడే బాధ్యత సాహిత్య అకాడమీ చేపట్టిందన్నారు. ప్రముఖ సాహిత్యకారులు, కవులు గాజోజు నాగభూషణం, గోపగాణి రవీందర్, శైలజ పాల్గొని, విద్యార్థులకు పలు విషయాలు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జైకిషన్ ఓజా, వైస్ ప్రిన్సిపాల్ గంగయ్య, తెలుగు విభాగం అధ్యక్షురాలు గోలి శ్రీలత, కో-ఆర్డినేటర్ తన్నీరు సురేశ్, అధ్యాపకులు హరీశ్, కుమార స్వామి, శ్రీనివాస్, సంధ్యారాణి, కవిత, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

జింక పిల్లను రక్షించిన అటవీ అధికారులు

జింక పిల్లను రక్షించిన అటవీ అధికారులు

జన్నారం, జూలై 27 : తాళ్లపేట్ రేంజ్ తపాలాపూర్ సెక్షన్ అడవుల్లోని 19వ కడెం డిస్ట్రిబ్యూటరీ కాలువలో ప్రమాదవశాత్తు పడి, కొట్టుకుపోతున్న జింక పిల్లను అటవీ అధికారులు రక్షించినట్లు రేంజ్ ఆఫీసర్ సుష్మారావు తెలిపారు. కాలువలో జింక పిల్ల కొట్టుకుపోతున్నదని చూసినవారి సమాచారం మేరకు అక్కడికి వెళ్లిన సెక్షన్ ఆఫీసర్ సహీదాపర్వీన్, బీట్ అఫీర్ లక్ష్మీపతి, బేస్‌క్యాంప్ వాచర్లు రక్షించారని పేర్కొన్నారు. దానికి వైద్య పరీక్షలు చేసి, అడవిలో వదిలేసినట్లు తెలిపారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూలై 27 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగ్‌రావు సూచించారు. వన మహోత్సవంలో భాగంగా శనివారం దస్నాపూర్‌లో ఇంటింటా వివిధ పూల, పండ్ల రకాల మొక్కలను పంపిణీ చేశారరు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సంతోశ్, ఉదయ్, ఉపాధిహామీ సిబ్బంది అనిల్ తదితరులు ఉన్నారు.

సీసీసీ నస్పూర్, జూలై 27 : నస్పూర్ మున్సిపాలిటీలోని 15వ వార్డులో చైర్మన్ సుర్కిళ్ల వేణు, వైస్ చైర్మన్ గెల్లు రజిత, కమిషనర్ చిట్యాల సతీశ్ ఇంటింటా మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ తిరుపతి, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ ప్రశాంత్, నాయకులు గెల్లు మల్లేశ్, కాలనీవాసులు, వార్డు ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కాసిపేట, జూలై 27 : మండలంలోని సోమగూడెంలో పోచమ్మ, సల్లమల్లన్న ఆలయాల్లో దేవతా వృక్షాలను కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నాటారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ గుడి అధ్యక్షుడు అడప పాపయ్య, కమిటీ సభ్యులు దుర్గం గోపాల్, దూడం మహేశ్, కుక్క రామచందర్, కొయ్యడ శ్రీనివాస్, బైరగోని సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో అలసత్వం చేయవద్దు

తాండూర్, జూలై 27 : పారిశుధ్య పనుల్లో అలసత్వం చేయవద్దని ఎంపీడీవో పీ శ్రీనివాస్ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని పలు జీపీల్లో శనివారం తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీవో అనిల్‌కుమార్‌తో పనులను పర్యవేక్షించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కార్యదర్శులకు వివరించారు. తాండూర్, గోపాల్‌నగర్ జీపీలో పర్యటించి, అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలలో మధ్యహ్న బోజనం, శానిటేషన్ పనులను పరిశీలించారు. ఆర్ఐ మురళీధర్, కార్యదర్శి వసంత తదితరులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన..

జైనూర్, జూలై 27 : మండలంలోని శివనూర్ గ్రామపంచాయతీ పరిధిలో స్పెషల్ అధికారి మధూకర్ పర్యటించి, పారిశుధ్యంతో పాటు అభివృద్ధి పనులను పరిశీలించారు. భారీ వర్షం కారణంగా ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని ప్రజలకు సూచించారు. కనక యాదవరావ్, నాయకులు సందీప్, గజానంద్, రాథోడ్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

బెల్లంపల్లి, జూలై 27 : జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో బెల్లంపల్లి పట్టణంలోని తాపీ సంఘ భవనంలో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆర్డీవో హరికృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై, రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందించారు. మొత్తం 165 యూనిట్ల రక్తం సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీశ్, కౌన్సిలర్ గెల్లి రాజలింగు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కంకణాల భాస్కర్‌రెడ్డి, కోశాధికారి సత్యపాల్ ప్రసాద్, సభ్యులు అభినవ సంతోష్, కాసర్ల శ్రీనివాస్, కాసర్ల రంజిత్, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నస్పూర్, జూలై 27 : జిల్లాలోని ప్రీమెట్రిక్, పోస్టుమెట్రిక్ వసతి గృహాల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, క్రాంతికుమార్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ డీడీ కార్యాలయంలో డీడీకి వినతి పత్రం అందించారు. తాగునీరు లేదని, సరిపడా స్నానపు గదులు, మరుగుదొడ్లు లేవని, భవనాలు కొన్ని శిథిలావస్థకు చేరి, పెచ్చులూడుతున్నాయని, విద్యార్థులు భయపడుతున్నారని తెలిపారు.

రోడ్లు ఇలా.. ప్రయాణమెలా?

- గ్రామాల్లోని దారుల్లో అడుగు అడుగుకో గుంత
- వర్షాలకు బురదతో చిత్తడిచిత్తడి..
- అడుగుతీసి అడుగువేయలేని దుస్థితి
- అధికారులు స్పందించాలని వేడుకుంటున్న ప్రజలు

పదిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లోని రోడ్లన్నీ మోకాలిలోతు బురదతో నిండిపోయాయి. చినుకుపడితే చాలు చిత్తడిగా మారుతున్నాయి. కాలినడకన కూడా వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. మరికొన్ని చోట్ల గుంతలమయంగా మారాయి. అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితి. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు నిత్య నరకం చూస్తున్నారు. కొన్ని చోట్ల ప్రమాదాలు జరిగిన సంఘటనలూ ఉన్నాయి. కాగా, రోడ్లు ఇలా ఉంటే.. ప్రయాణించేదెలా..? అంటూ ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. త్వరగా స్పందించి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- పెంచికల్‌పేట్/హాజీపూర్/భీమిని/దండేపల్లి/దహెగాం/వేమనపల్లి, జూలై 27

- పెంచికల్‌పేట్ మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలు జిల్లెడ, మొర్లిగూడ గ్రామాలకు కనీసం కాలినడకన కూడా వెళ్లలేని స్థితిలో రోడ్డు కోతకు గురైంది. నిత్యావసర సరుకులు, అత్యవసర సేవల కోసం బెజ్జూర్, పెంచికల్‌పేట్ మండల కేంద్రాలకు ఈ దారి గుండానే వెళ్లే పరిస్థితి. అత్యవసర సమయంలో అంబులెన్స్ కాదుకదా బైక్ కూడా రాలేని దుస్థితి.
- హాజీపూర్ మండలం ముల్కల్ల పరిధిలోని వాగొడ్డుపల్లెలోని చెరువుకట్ట బురదమయంగా మారింది. ప్రజలు నిత్యం ఇబ్బందిపడుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శిని సంప్రదించగా, ఇటీవల బదిలీపై వచ్చానని తెలిపారు. వర్షాలు తగ్గిన తర్వాత మట్టి పోయిస్తామని పేర్కొన్నారు.
- భీమిని మండలానికి వెళ్లే టేకులపల్లి ఎక్స్ రోడ్డు-రాంపూర్ వరకు వెళ్లే రోడ్డు మూడు కిలోమీటర్లు గుంతలమయంగా తయారైంది. భీమిని మండలానికి వెళ్లే వాహనదారులు మూడు కిలోమీటర్లకు ముప్పు తిప్పలు పడుతున్నారు. బైక్‌లు, ఆటోలు గుంతల్లో పడి చెడిపోతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- దండేపల్లి మండలం కొర్విచెల్మ గ్రామంలో ఇటీవల వేసిన మట్టి రోడ్డు బురదమయంగా మారింది. భీమన్నగూడెం నుంచి కడెం కెనాల్ రోడ్డు వరకు ఇటీవల ఈజీఎస్ నిధులతో స్థానిక కాంగ్రెస్ నాయకులు మట్టి రోడ్డు పనులు చేశారు. నాసికరం మట్టి పోయడంతోనే బురదగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పొలాలకు వెళ్లే రైతులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- దహెగాం మండలంలో రోడ్లన్నీ గుంతలు పడి ప్రయాణం నరకయాతనగా మారిందని ప్రజలు వాపోతున్నారు. దహెగాం-కాగజ్‌నగర్, దహెగాం-మోట్లగూడ ప్రధాన రహదారులతోపాటు, పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా మారాయి. ఏ గ్రామానికి వెళ్లాలన్నా వాహనదారులు, ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. వాహనాలు నడిపే సమయంలో ఏ గుంతలో పడతామోనన్న భయంతో ప్రయాణించాల్సి వస్తున్నదని పేర్కొంటున్నారు.
- వేమనపల్లి మండలం మంగెనపల్లి సమీపంలోని రహదారిపై వంతెనకు పెద్ద గుంత ఏర్పడింది. వాహనదారులు భయపడుతున్నారు. నిత్యం మండలకేంద్రం నుంచి ప్రజలు బెల్లంపల్లి, చెన్నూర్‌కు ఈ దారి గుండానే వెళ్తుంటారు. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి, రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

దండేపల్లి : బురదగా మారిన రోడ్డు

కన్నెపల్లి : గుంతలుగా మారిన రహదారి

పెంచికల్ పేట్ : కోతకు గురైన మొర్లిగూడ రోడ్డు

దహెగాం : అధ్వానంగా దహెగాం-కాగజ్‌నగర్ రహదారి

వేమనపల్లి : రహదారిపై ఏర్పడిన గుంత

పాఠశాలల్లో బోనాలు

నస్పూర్ : శ్రీ చైతన్య పాఠశాలలో వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

రెబ్బెన : ఎస్వీ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు

నస్పూర్/సీసీసీ నస్పూర్/దండేపల్లి/కాసిపేట/మందమర్రి/రెబ్బెన, జూలై 27 : జిల్లాలోని ఆయా పాఠశాలల్లో శనివారం బోనాల వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక పూజల చేశారు. పోతురాజులు, అమ్మవార్ల వేషధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పండుగ ప్రాముఖ్యతను వివరించారు. నస్పూర్‌లోని లక్ష్మీనగర్‌లో గల శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రధానోపాధ్యాయుడు అయూబ్, డీన్ ప్రియాంక, ఇన్‌చార్జీలు అనగమాత, కృష్ణవేణి, తల్లిదండ్రులు.., సీసీసీ నస్పూర్‌లోని సృష్టి పాఠశాలలో కరస్పాండెంట్ అంబాల రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు రజిత, రమాదేవి, రవళి.., దండేపల్లి మండలం గుడిరేవు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బొలిశెట్టి బుచ్చన్న, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, ఉపాధ్యాయులు కల్పన.., కాసిపేట మండలం ధర్మారావుపేట ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎల్ సుధాకర్ నాయక్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు.., మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో గల శ్రీచైతన్య పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, పాఠశాల డీన్ ఇలియాజ్, సీ బ్యాచ్ ఇన్‌చార్జి సంపత్, ప్రైమరీ ఇన్‌చార్జి సునీత, ఉపాధ్యాయులు.., రెబ్బెన మండల కేంద్రంలోని ఎస్వీ ఇంగ్లిష్ మీడియం హై స్కూల్‌లో కరస్పాండెంట్ దీకొండ సంజీవ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవసరాలకు సరిపడా విద్యుత్ సామగ్రి

జిల్లా స్టోర్స్‌లో సామగ్రిని పరిశీలిస్తున్న ఎస్ఈ

మంచిర్యాలటౌన్, జూలై 27 : వర్షాలు, వరదల నేపథ్యంలో రాబోయేకాలంలో అవసరాలకు సరిపడా విద్యుత్ సామగ్రి అందుబాటులో ఉన్నదని మంచిర్యాల విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఎస్ఈ) ఎన్ శ్రావణ్‌కుమార్ అన్నారు. మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాలలో గల విద్యుత్ శాఖ జిల్లా స్టోర్స్‌ను శనివారం ఆయన తనిఖీ చేశారు. విద్యుత్ అవసరాలకు సరిపడా సామగ్రిని ఇండెంట్ లిస్టు ఆధారంగా పరిశీలించారు. జిల్లాకు సంబంధించిన టీ అండ్ డీ పనులు, కొత్త సర్వీసుల మంజూరుకు కావాల్సినంత మెటీరియల్ సమృద్ధిగా ఉన్నదని తెలిపారు. కొత్త వ్యవసాయ, గృహ, గృహేతర కనెక్షన్లకు సంబంధించి మీటర్లు తదితర సామగ్రి అందుబాటులో ఉన్నదన్నారు. వినియోగదారులకు 24 గంటల పాటు, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. ఆయన వెంట స్టోర్స్ ఏడీ విలాస్, ఏఈ టెక్నికల్ తిరుపతి ఉన్నారు.

నేడు కరెంట్ బిల్ కౌంటర్లు ఒపెన్..

కరెంటు బిల్లులు చెల్లించేందుకు ఆదివారం కూడా కౌంటర్లను తెరిచి ఉంచుతున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్‌కుమార్ తెలిపారు. కరెంటు బిల్లులు చెల్లించాల్సిన విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రెగ్యులర్ చేయాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ : పాదయాత్రగా వస్తున్న ఉద్యోగులు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూలై 27 : సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేసి, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల ఉద్యోగులు శనివారం రెబ్బెన నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించారు. వీరికి పీజీహెచ్ఎంల జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సుభాష్, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఉషన్న, టీపీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్ మద్దతు తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఆ తర్వాత కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేకు వినతిపత్రాన్ని అందజేశారు. ఎస్ఎస్ఎస్ ఏజేఏసీ జిల్లా గౌరవాధ్యక్షుడు కొప్పుల మోహన్, ప్రధాన కార్యదర్శి తుకారాం, జిల్లా అధికార ప్రతినిధి గేడేకార్ సంతోష్, రెబ్బెన మండల సీఆర్పీలు దేవేందర్, మహేశ్వర్, సత్యనారాయణ, సంతోష్‌కుమార్, నగేశ్, రాజేశ్, దేవేందర్, తిరుపతి, సుభాష్, మహేశ్, సత్యనారాయణ, సోను, సందీప్, రాము, సుభాష్, రమేశ్, దేవన్న పాల్గొన్నారు.

కౌటాల, జూలై 27 : సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు మండల కేంద్రంలోని కేజీబీవీ ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ, కేజీబీవీలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ టైం స్కిల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్సీ, ఉద్యోగులున్నారు.

రాజారాంరెడ్డి జన్మదిన వేడుకలు

జన్నారం, జూలై 27 : బీఆర్ఎస్ పార్టీ జన్నారం మండలాధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి జన్మదిన వేడుకలను పానకల్ టౌన్ అధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్‌గౌడ్ అధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు మున్వర్‌అలీఖాన్, మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్, జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్‌కుమార్, లెక్కల మల్లయ్య, నర్సాగౌడ్, శివ, నిజాముద్దీన్, మురళి, శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం వర్ధంతి

తాండూర్, జూలై 27 : తాండూర్ మండల పరిధిలోని సేవాజ్యోతి శరణాలయంలో శనివారం ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శరణాలయం వ్యవస్థాపక అధ్యక్షురాలు గజ్జెల్లి శ్రీదేవి మల్లేశం, నిర్వాహకులు, మానసిక మతిస్థిమితం లేని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ

మందమర్రి, జూలై 27 : మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిల్లోని అన్ని ప్రభుత్వ వసతి గృహాల్లో శనివారం దోమల నివారణకు ఏసీఎం మందు పిచికారీ చేశారు. మందమర్రి మండల వైద్యాధికారి రమేశ్ ప్రారంభించారు. సీహెచ్‌వో గంగాధర్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్, సూపర్ వైజర్ విజయ, హెల్త్ అసిస్టెంట్లు మధుసూదన్, రమేశ్, శ్రీధర్, ఏఎన్ఎంలు సుశీల, శంకరమ్మ, మంగ, సుజాత, రాజేశ్వరి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వాంకిడి, జూలై 27 : బంబార ఆశ్రమ, చౌపన్ గూడ కొలాం ఆశ్రమ ప్రాథమిక పాఠశాల తరగతి గదుల్లో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో దోమల మందు పిచికారీ చేశారు. విస్తరణ అధికారి రవిదాస్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైద్యశిబిరం ఏర్పాటుచేసి, మందులు అందజేశారు. ఏఎన్ఎంలు లక్ష్మి, భాగ్యశ్రీ, వార్డెన్లు వెంకట్రావ్, దౌలత రావ్, ఆశ కార్యకర్తలు లక్ష్మి, జంగుబాయ్ పాల్గొన్నారు.

ఎన్‌సీఆర్సీ అధ్యక్షుడిగా రాజేశ్ కుమార్

మంచిర్యాల (ఏసీసీ), జూలై 27 : జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ (ఎన్‌సీఆర్సీ) మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా కుందారపు రాజేశ్ కుమార్ నియమితులయ్యారు. ఎన్‌సీఆర్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ డేలిగేట్స్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో నియామక పత్రాన్ని సదరు అధికారుల నుంచి రాజేశ్ అందుకున్నారు. డిసెంబర్ 31, 2026 వరకు పదవిలో ఉంటారు.

ఒకరి ఆత్మహత్య

కోటపల్లి, జూలై 27 : కోటపల్లి మండల కేంద్రానికి చెందిన ఇప్స నారాయణ(70) శనివారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఏఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. చెన్నూర్‌లోని తన కొడుకు సంపత్ వద్ద ఉంటున్న నారాయణ, అల్సర్‌తో బాధపడుతున్నాడు. ఇటీవల వైద్య పరీక్షలు చేయించుకున్నాడు. శనివారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిన నారాయణ, కోటపల్లికి వచ్చాడు. ఇంట్లో ఉరేసుకున్నాడు. కొడుకు సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వివరించారు.

రాష్ట్రస్థాయి పరీక్షకు ఎంపిక

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూలై 27 : జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన జపాన్ ఉన్నత పాఠశాలల సైన్స్ కార్యక్రమం సకుర జిల్లాస్థాయి పరీక్షలో తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థి శ్రీ హర్షిత ఈ నెల 30న జరిగే రాష్ట్రస్థాయి పరీక్షలకు ఎంపికైనట్లు డీఈవో పార్శి అశోక్ తెలిపారు. విద్యార్థిని డీఈవో పార్శి అశోక్, జిల్లా సైన్స్ అధికారి కటుకం మధుకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ అభినందించారు.

వాటర్ ప్లాంట్ వితరణ

వాంకిడి, జూలై 27 : వాంకిడి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు విద్యాధన్ ట్రస్ట్ సభ్యులు రెండు ఆర్వో ప్లాంట్లను శనివారం వితరణ చేశారు. వారికి ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యాధన్ ట్రస్ట్ ఆర్గనైజర్ సతీశ్, సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎకో అండర్ పాస్ బ్రిడ్జి సందర్శన

రెబ్బెన, జూలై 27: రెబ్బెన రేంజ్ పరిధిలోని గోలేటి సెక్షన్ అమీన్‌గూడ బీట్‌లో ఎకో అండర్‌పాస్ బ్రిడ్జిని తెలంగాణ స్టేట్ అకాడమీ నుంచి శిక్షణ పొందుతున్న 35వ అటవీ బీట్ అధికారుల బ్యాచ్ సందర్శించినట్లు ఇన్‌చార్జి రేంజ్ అధికారి శ్రీధరచారి తెలిపారు. వైల్డ్ యానిమల్స్‌కు ఏవిధంగా సహాయ పడుతుందో వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారుల అసిస్టెంట్ కోర్సు డైరెక్టర్ రామ్మోహన్, గోలేటి సెక్షన్ ఆఫీసర్ సతీశ్, బీట్ అధికారి భుక్య రవిలతో పాటు పలువురు ఉన్నారు.

ఒకరిపై కేసు నమోదు

భీమారం, జూలై 27 : కొత్తపల్లిలో ఉడుత పోశక్కకు చెందిన నాటు కోళ్లకు మందు పెట్టి చంపినందుకు బండం సురేందర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాములు తెలిపారు. పోశక్కకు నాటు కోళ్లను పెంచుకుటున్నది. సురేందర్ బియ్యంలో మందు కలిపి వాటికి పెట్టాడు. అవి తిన్న ఐదు కోళ్లు చనిపోయాయి. వాటి తో పాటు గొర్రె, పెంపుడు కుక్క కూడా మృతిచెందాయి. పోశక్క ఫిర్యాదు మేరకు అందుకు కారణమైన సురేందర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సీట్ల సంఖ్య పెంచాలి

కాగజ్‌నగర్, జూలై 27 : సిర్పూర్ నియోజకవర్గంలోని బీసీ బాలురు, బాలికల హాస్టళ్లలో సీట్ల సంఖ్య పెంచాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ జడ్పీ చైర్మన్ గణపతి, టీపీసీసీ సభ్యుడు అర్షద్ హుస్సేన్ కోరారు. ఈ మేరకు శనివారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. సమస్యలపై వివరించారు.

గ్రామస్తులకు అవగాహన

చెన్నూర్ రూరల్, జూలై 27 : చెన్నూర్ మండలం కత్తెరశాలలో గ్రామస్తులకు సీసీ కెమెరాల పనితీరుపై ఎస్ఐ శ్వేత అవగాహన కల్పించారు. యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఎర్రన్న, గ్రామస్తు పాల్గొన్నారు.

తాత్కాలిక భవనంలోకి మార్చాలి

బెల్లంపల్లి, జూలై 27 : మహాత్మా జ్యోతి బాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల వసతి గృహాన్ని, తాత్కాలిక భవనంలోనికి మార్చాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరారు. వసతి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన పేరెంట్స్ మీటింగ